క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నగరం ఎస్సై సురేష్

మామిడికుదురు: ప్రజాస్వామ్యం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నగరం ఎస్సై పి.సురేష్ సూచించారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటు ప్రాధాన్యతను గుర్తించి ఓట్లు వేయాలన్నారు. దీనిపై ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో జాతీయ సేవా పథకం విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్సై కోరారు. బాధ్యతాయుతమైన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్లను వరుస క్రమంలో పంపే విధానంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మోకా రంగారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు వాసంశెట్టి నాగరాజు, పొన్నమండ సుబ్బారావు, బి.సృజన, పి.రాధ, వై.రవికుమార్, కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

రావులపాలెం: ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నట్టు సార్వత్రిక ఎన్నికల జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పరదీప్ కుమార్ అన్నారు. శనివారం రావులపాలెం మండలంలోని అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గత ఎన్నికలు నిర్వహించిన తీరు, పోలింగ్ శాతం తదితర వివరాలను ఆయన పరిశీలించారు. అలాగే రావులపాలెం బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.

పేదల ఆశాజ్యోతి సీఎం జగన్



నగరం సమావేశంలో మాట్లాడుతున్న పి.గన్నవరం అభ్యర్థి వేణుగోపాలరావు

మామిడికుదురు: పేద ప్రజల ఆశాజ్యోతి సీఎం వైఎస్ జగన్ అని, అతన్ని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే ప్రజలకు అన్ని విధాలా మేలు జరుగుతుందని పి.గన్నవరం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలో నీతిపూడి గణేష్‌బాబు ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని వేణుగోపాలరావు పేర్కొన్నారు. సీఎం అమలు చేస్తున్న పథకాలు నేడు ఎంతో మందికి ఆర్థికంగా చేయూతనందిస్తున్నాయని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి, జగన్ సీఎం అయ్యేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. నగరంలో పార్టీ తిరుగులేని ఆధిక్యత సాధించే దిశగా కృషి చేస్తానని నీతిపూడి గణేష్‌బాబు తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, పార్టీ నేతలు డీఎంఆర్ శేఖర్, కొమ్ముల రాము, కడలి శ్రీను, కశిరెడ్డి అంజిబాబు, కుసుమ వనజ కుమారి, కటకంశెట్టి ఆదిత్య, జాలెం అనూష, నూర్జైన్ అబ్బాస్, అన్వర్ తాహెర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ రికార్డుల పరిశీలన

ఆలమూరు: మండలంలోని సూర్యారావుపేట ఆయుష్మాన్ భారత్ మందిరంలో శనివారం రికార్డుల పరిశీలన జరిగింది. పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సాయికిషోర్ స్థానిక కార్యాలయానికి వెళ్లి రికార్డులను పరిశీలించారు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో చిన్నారులందరికీ టీకాలు వేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు, అలాగే వేసవి దృష్ట్యా ఇంటింటికీ ఓఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లను పంపిణీ చేయాలని కోరారు. సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, వైద్యారోగ్య సిబ్బంది వి.సువర్చల, ఆర్.శిలువరత్నం, నేరేడుమిల్లి వేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో భేష్

- ప్రజల్లో విశేష స్పందన
- మళ్లీ జగన్‌కే పట్టం కడతామంటున్న జనం

కొత్తపేట: ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోకు ప్రజల్లో నుంచి విశేష స్పందన కనిపించింది. 2019 ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోను, ఇచ్చిన హామీలు అన్నీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే అమలు చేసి, పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నింపి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడిన సీఎం జగన్‌ను ఆయా కుటుంబాలు గుండెల్లో పెట్టుకుని అభిమానిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోతో సంబంధం లేకుండానే మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు మరికొన్ని పథకాలను విస్తరించడంతో ప్రజల్లో మంచి స్పందన వ్యక్తమైంది. ముఖ్యంగా వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, ఈబీసీ నేస్తం కొనసాగింపుతో పాటు వైఎస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16,000కు పెంపు, జగనన్న అమ్మ ఒడి రూ.17 వేలకు పెంపు వంటి, వైఎస్సార్ పింఛను కానుక వంటి వివిధ పథకాలు మొత్తాన్ని పెంచడంపై ఆయా వర్గాలు ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.

జగన్‌తోనే పేదల సంక్షేమం



రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల కోసం అమలు చేసిన ఈ సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని నమ్ముతున్నాం. దానికనుగుణంగానే మళ్లీ వచ్చే ఐదేళ్లలో వివిధ పేదల సంక్షేమ పథకాలతో పాటు వైఎస్సార్ పింఛను కానుక రూ.3,500 వరకూ పెంచుతామని మేనిఫెస్టోలో వివరించారు. చాలా ఆనందంగా ఉంది.



– పాలంగి దానియేలు, దివ్యాంగుడు, కొత్తపేట

వ్యవసాయ రంగానికి ఎంతో మేలు

ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో రైతు భరోసా రూ.16 వేలకు పెంచడం, ఇతర ప్రోత్సాహకాలు కొనసాగించడం వంటి అంశాలు వ్యవసాయ రంగాన్ని ఎంతో మేలు చేకూరుస్తాయి. రైతులు ఉత్సాహంగా వ్యవసాయం చేయడానికి దోహదపడతాయి.



– పెదపూడి బాపిరాజు, అధ్యక్షుడు, రైతుసంఘం, వాడపాలెం

జగన్ ప్రభుత్వంలోనే మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం



గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం చేకూర్చారు. నాకు ఈబీసీ నేస్తం, అమ్మఒడితో పాటు మా వారికి పింఛన్ కానుక వస్తున్నాయి. ఇంటి స్థలం కూడా వచ్చింది. అలా మా పేద కుటుంబానికి సుమారు రూ.5.50 లక్షల లబ్ధి చేకూరింది. మళ్లీ జగన్ సీఎం అయితేనే ఈ పథకాలు అందుతాయి. ఇల్లు కట్టుకుంటాం.

– సుతాపల్లి వెంకటసుబ్బలక్ష్మి, గృహిణి, కొత్తపేట

అన్నివిధాలుగా ముస్లింలకు న్యాయం



ముస్లిం, మైనార్టీలకు అన్ని విధాలుగా న్యాయం అంటూ జరిగిందంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలోనే. వైఎస్సార్ రిజర్వేషన్లు కల్పించగా, జగన్ వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థికంగా ఆదుకున్నారు. మళ్లీ ఆయన సీఎం అయితేనే ఆయా పథకాలు అమలు జరుగుతాయి. ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం. – షేక్ ఖాజాబాబు, ప్రెసిడెంట్, కమ్మిరెడ్డిపాలెం మసీదు, కొత్తపేట

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే రావాలి

సఖినేటిపల్లి: రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌నే చేసుకుని, సంక్షేమ పథకాలు కొనసాగించుకోవాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు నల్లి డేవిడ్ అన్నారు. శనివారం అంతర్వేదికరలో గెడ్డం అమ్ములు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కోర్ కమిటీ సభ్యులతో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం పేరుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం కిట్లను పార్టీ నాయకుడు డేవిడ్ వారికి పంపిణీ చేశారు. అనంతరం జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్ మాట్లాడుతూ, పథకాలతో పాటు, గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా సీఎంగా మళ్లీ జగన్‌నే గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని సూచించారు. అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావుకు, రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావుకు ఫ్యాను గుర్తులపై రెండు ఓట్లు వేసేలా తగిన కృషి చేయాలని మోహన్ కోరారు. బెల్లంకొండ ఏసు, పాటి నెహ్రూ, విప్పర్తి అనిత, స్వర్ణన్‌రాజు, కొల్లాబత్తుల రాజు, వీరబాబులు, బుజ్జి, ఏసుబాబు పాల్గొన్నారు.

మజ్జిగతో ఉపశమనం

అంబాజీపేట: అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలకు చల్లని మజ్జిగతో ఉపశమనం లభిస్తుందని సర్పంచ్ వాసంశెట్టి రేవతి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి పెదబాబులు అన్నారు. వక్కలంకలో బాటసారులకు, ఉపాధి కూలీలకు, వృద్ధులకు సర్పంచ్ రేవతి ఆధ్వర్యంలో మజ్జిగను శనివారం పంపిణీ చేశారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

కొత్తపేట: మోసపూరిత హామీలు ఇచ్చి ఏరు దాటాక తెప్ప తగలేసే టీడీపీ నాయకుల మాటలు నమ్మలేం.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్సార్‌సీపీనే నమ్ముతాం.. ఆ పార్టీతోనే పయనిస్తాం.. అంటూ మండలంలోని వాడపాలెం సమీప ప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు స్పష్టం చేశారు. ఆ మేరకు టీడీపీకి చెందిన కొడమంచిలి జ్యోతి, కుమారి, సవరపు సత్యశ్రీ, దివ్య, లంక నవనిక, రేఖ, ఉండ్రాజవరపు కరుణ సహా 30 మంది స్వచ్ఛందంగా ఆ పార్టీకి రాజీనామా చేసి, గోపాలపురం వెళ్లి, ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో మీ విజయానికి తోడ్పడతామని వారు హామీ ఇచ్చారు. దానికి ప్రతిగా జగ్గిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, మీకు ఏ కష్టమొచ్చినా, సమస్య ఎదురైనా రావచ్చని అన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

మామిడికుదురు: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ప్రజల మన్ననలు అందుకుంటుందని పి.గన్నవరం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. నగరం గ్రామంలో ప్రముఖ న్యాయవాది నీతిపూడి గణేష్‌బాబు సారథ్యంలో శనివారం పలువురు టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. మాజీ సర్పంచ్ కలిగితి సుభద్ర, ఇక్బాల్ హుస్సేన్, కొల్లాబత్తుల అశోక్, ముత్యాల సత్యనారాయణ, బొక్కా నాగేంద్రబాబు, పాటి జనార్దన్, పిండి తాతారావు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి విప్పర్తి వేణుగోపాలరావు పార్టీ కండువాలు వేసి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గణేష్‌బాబు మాట్లాడుతూ సీఎం జగన్ ఆశయాలు నచ్చి తాను పార్టీలో చేరానన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుతో పాటు విపక్ష నేతలు అందరూ కలిసి జగన్‌ను ఇబ్బంది పెట్టినా ఎక్కడా అతని ఆత్మ విశ్వాసం సన్నగిల్లలేదన్నారు. కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీను, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, డీఎంఆర్ శేఖర్, నీతిపూడి గణపతిరావు, కశిరెడ్డి అంజిబాబు, కొమ్ముల రాము, జక్కంపూడి వాసు, కటకంశెట్టి ఆదిత్య, మిండగుదుటి చిన్ని పాల్గొన్నారు.



గోపాలపురంలో పార్టీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



నగరంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు



చొప్పెల్లలో వైఎస్సార్ సీపీలో చేరిన ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి

ఆలమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, సంక్షేమాభివృద్ధి సాధ్యమని భావించి ఎగసిపడే కెరటాల మాదిరిగా వైఎస్సార్ సీపీలో చేరుతున్న ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని చొప్పెల్ల, నవాబుపేట గ్రామాల్లో శనివారం ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల విస్తృత ప్రచారం జరిగింది. ఆయా గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సుమారు 300 మంది కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు.

మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిరోజు జరుగుతున్న చేరికలతో వైఎస్సార్ సీపీ మండలంలో మరింతగా బలపడుతూ ప్రచారంలో దూసుకుపోతుంది. కార్యక్రమంలో రావులపాలెం జెడ్పీటీసీ కె.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు దంగేటి చంద్రకళ, సూరంపూడి ముత్యాలమ్మ, రాష్ట్ర యూత్ కార్యదర్శి దియ్యన పెదకాపు, దంగేటి బాపనయ్య, ఆకుల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

- కొత్తపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ఆలమూరు: రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా గత ప్రభుత్వాలు అమలు చేయని రీతిలో అభివృద్ధిని సంక్షేమ పథకాలను ఏకధాటిగా అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని చొప్పెల్ల, నవాబుపేట గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు దంగేటి చంద్రకళ, సూరంపూడి ముత్యాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈప్రచారానికి ఆయా గ్రామాల ప్రజలు గజమాలలు వేసి పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నుదుట కుంకుమను దిద్ది హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. రాష్ట్రంలో సీఎం జగన్ నెరవేర్చిన హామీలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేసిన అభివృద్ధి మరోసారి గెలిపిస్తుందని గ్రామస్తులు దీవించారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ నేతృత్వంలో అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రతి గడపకు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై మీ రెండు ఓట్లు వేసి ఎంపీగా రాపాక వరప్రసాద్‌ను, ఎమ్మెల్యేగా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అభ్యర్థించారు. అలాగే గ్రామాభివృద్ధి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

మంచి చేశాం మళ్లీ మీ ముందుకు వస్తున్నాం

రావులపాలెం: మంచి చేశాం మళ్లీ మీ ముందుకు వస్తున్నాం అంటూ వైఎస్సార్ సీపీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం రావులపాలెం మండలం దేవరపల్లి, కేతరాజుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని, గత పాలకులలా ప్రజలను మోసం చేయకుండా అభివృద్ధి చేసి చూపించామని, వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరలా అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ దేవరపల్లి గ్రామంలో జగనన్న ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా రూ.61.36 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుమారు రూ.5 కోట్లు కలిపి మొత్తం దేవరపల్లిలో రూ.66.36 కోట్ల నిధులు కేటాయించామన్నారు. కేతరాజుపల్లిలో జగనన్న ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా సుమారు రూ.10 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుమారు రూ.కోటి కలిపి మొత్తం కేతరాజుపల్లి గ్రామంలో రూ.11 కోట్లు కేటాయించామన్నారు. ప్రజలు జరిగిన మంచిని గమనించి మంచి చేసే జగనన్న ప్రభుత్వానికే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరలా పట్టం కట్టాలని కోరారు.



దేవరపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గిరెడ్డి

శ్రీచక్ర ఆలయంలో జగ్గిరెడ్డి కుటుంబం పూజలు

కొత్తపేట: స్థానిక ఏనుగులమహల్‌లో వేంచేసిన శ్రీచక్ర మహామేరు యంత్రాలయం (రాజరాజేశ్వరీదేవి ఆలయం) లో వైఎస్సార్ సీపీ కొత్తపేట అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు, గణపతి హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సతీమణి లావణ్య, సోదరీమణులు శైలజ తదితరులు ఉదయం ఆలయానికి చేరుకోగా వారికి ఆలయ ప్రధాన అర్చకుడు అయిలూరి సుబ్రహ్మణ్యం, వేదపండితులు వారితో ప్రత్యేక పూజలు చేయించారు. జగ్గిరెడ్డి కుటుంబానికి అన్నింటా విజయం చేకూరాలని పండితులు వేదాశీస్సులు అందజేశారు.

అనుమానం పెనుభూతమై..

తాడిగడపలో భార్యను చంపిన భర్త

పెనమలూరు: అనుమానం పెనుభూతంగా మారి ఓ భర్త భార్యను హతమార్చిన ఘటన తాడిగడపలో శనివారం చోటు చేసుకుంది. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం... యనమలకుదురుకు చెందిన షేక్ షకీలా (40) ఆర్‌ఎంపీ డాక్టర్‌గా పని చేస్తుంది. ఆమెకు ఖాదర్‌వలీతో గతంలో వివాహం అయింది. విభేదాల కారణంగా ఇద్దరూ విడిపోయారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. కాగా గత తొమ్మిదేళ్ల క్రితం రావులపాలెం సమీపంలో ఉన్న దేవరపల్లికి చెందిన శీలం శ్రీనివాసరావు ఫేస్‌బుక్‌లో షకీలాకు పరిచయమయ్యాడు. ఆయనకు కూడా గతంలో వివాహం అయింది. భార్యతో విడిపోయాడు. దీంతో షకీలా, శ్రీనివాసరావు వివాహం చేసుకున్నారు. వీరికి పిల్లలు లేరు. శీలం శ్రీనివాసరావు పోరంకి పచ్చళ్ల కంపెనీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. వీరు పటమట, అయ్యప్పనగర్, కానూరు, మహదేవపురం, యనమలకుదురు, సనత్‌నగర్‌లలో కాపురం ఉండి గత నెల రోజుల క్రితం తాడిగడప విజయనగర్‌కాలనీలో అద్దెకు వచ్చారు. అయితే భార్య షకీలా ప్రవర్తనపై భర్తకు అనుమానం రావటంతో తరచుగా గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి 11 గంటలకు భర్త శ్రీనివాసరావు ఇంటికి వచ్చిన సమయంలో షకీలా ఎవరితోనో ఫోన్‌లో గుసగుసలాడటం గమనించాడు. దీంతో షకీలాతో అతడు గొడవపడ్డాడు. ఆమె మెడకు నైటీ క్లాత్ బిగించి హత్య చేశాడు. భార్యాభర్తల అరుపులు విన్న ఇంటి యజమాని అడుసుమిల్లి జితేంద్ర పై అంతస్తులో ఉన్న షకీలా ఉంటున్న పోర్షన్ వద్దకు వచ్చి చూడగా అప్పటికే ఆమె మృతి చెందింది. భర్త ఈ ఘటనతో పారిపోయాడు. మృతురాలి కుమార్తె షేక్ షామీనా ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలే విజయానికి బాటలు

శివకోడు నుంచి తాటిపాక వరకు ర్యాలీ

రాజోలు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే విజయానికి బాటలని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శనివారం పల్లెపల్లెకు గొల్లపల్లి ప్రచార కార్యక్రమంలో భాగంగా శివకోడు పల్లవపాలెం నుంచి తాటిపాక వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ బొంతు రాజేశ్వరరావులు ర్యాలీలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జై..జగన్, జై..రాపాక, జై..గొల్లపల్లి అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. శివకోడు, రాజోలు, సోంపల్లి, పొదలాడ, తాటిపాక సెంటర్, పెద్దవంతెన వరకు ర్యాలీ కొనసాగింది. రాజోలు అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు మహిళలు హారతులు ఇచ్చి విజయం మీదే అంటూ భరోసా ఇచ్చారు. గొల్లపల్లి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం విరాజిల్లుతోందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక చేయూతనిచ్చారన్నారు. అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ మళ్లీ సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని విజయపథంలో నిలిపితే సంక్షేమ పథకాలు నిరాటంకంగా అమలు జరుగుతాయన్నారు. పొత్తుల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు మూడు పార్టీలు జతకట్టాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, సర్పంచ్ నక్కా రామారావు, పార్టీ నాయకులు కంచర్ల శేఖర్, ఇంటిపల్లి బుజ్జి, మెడబల రాజ్‌కుమార్, బొంతు రమేష్, బొమ్మిడి వెంకటేష్ పాల్గొన్నారు.



రాజోలులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గొల్లపల్లి, రాపాక

వేంకటేశ్వరుని ఆలయానికి పోటెత్తిన భక్తులు

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో వేంచేసిన అలిమేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారి దర్శనం కోసం శనివారం భక్తులు పోటెత్తారు. స్వామికి ఆలయ వేదపండితుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున తోమాల సేవ, అర్చన, నైవేద్యం, నక్షత్ర హారతి, కుంభ హారతి వంటి విశేష పూజలు చేశారు. వేదపండితులు స్వామికి తులసి పూజలు చేశారు. స్వామిని వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామికి పటిక బెల్లం మొక్కుగా చెల్లించారు.